ఎదుటా నీవే ఎదలోన నీవే... ll 2 ll

ఎటు చూస్తే.. అటు నీవే... మరుగైనా కావే...

ఎదుటా నీవే ఎదలోన నీవే...

మరుపే తెలియని నా హృదయం... తెలిసీ వలచుట తొలి నేరం... అందుకే యీ గాయం...

మరుపే తెలియని నా హృదయం... తెలిసీ వలచుట తొలి నేరం... అందుకే యీ గాయం...

గాయాన్నైన మాన నీవు... హృదయాన్నైన వీడి పోవు...

కాలం నాకు సాయం రాదు.... మరణం నన్ను చేరనీదు....

పిచ్చి వాణ్ణి కానీదు... హ హ హ... ఒహో హో హో... ఉహూ హూ హూ హూ.....

ఎదుటా నీవే ఎదలోన నీవే... ఎటు చూస్తే.. అటు నీవే... మరుగైనా కావే... ఎదుటా నీవే ఎదలోన నీవే...

కలలకు బయపడి పోయాను... నిదురకు దూరం అయ్యాను... వేదన పడ్డాను.... ll 2 ll

స్వప్నాలైతె క్షణికాలేగా... సత్యాలన్ని నరకాలేగా...

స్వప్నం సత్యమైతే వింత, సత్యం స్వప్నం అయ్యేదుందా...

ప్రేమకింత బలముందా... హ హ హ... ఒహో హో హో... ఉహూ హూ హూ హూ.....

ఎదుటా నీవే ఎదలోన నీవే... ఎటు చూస్తే.. అటు నీవే... మరుగైనా కావే...

www.telugulyrics.org